నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 132 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 9-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

నీవు నాకు రక్ష నీకునేనును రక్ష
అనుచు అన్న కరము అక్క గట్టె
రాఖీపర్వదినము రాగాలు పంచుచు
శుభముకోరుకొనిరి యుభయులున్న

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# అమెరికాకు షాకిచ్చిన భారత్..

## ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్



- 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాషింగ్టన్ పర్యటన రద్దు

**న్యూఢిల్లీ,**
అగ్రరాజ్యం అమెరికా కు భారత్ షాకిచ్చింది. అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు భారత్ తాత్కాలికంగా బ్రేకులు వేసింది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది.తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తాజాగా తీసుకున్న

-మిగతా 2 లో

# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

## భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు





**వాషింగ్టన్,**
భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని

-మిగతా 2 లో



# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

## ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం

- తన ఆరోపణలపై ఈసీ ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

**బెంగళూరు, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని

-మిగతా 2 లో



# దేశంలో టాప్-10 సురక్షిత నగరాలు ఇవే.

- హైదరాబాద్‌కు దక్కని చోటు..!

**న్యూఢిల్లీ,ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తం గా ఉన్న సురక్షిత నగరాలు, దేశాలు–2025 జాబితాను విడుదల చేసింది. అందులో భారత్ కు చెందిన 10 నగరాలు కూడా ఉన్నాయి. భారతదేశానికి చెందిన సురక్షిత నగరాల్లో కర్ణాటక లోని మంగళూరు తొలి స్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీ అట్టడుగున ఉంది.గుజరాత్‌లోని వడోదర, అహ్మదాబాద్, సూరత్ నగరాలకు కూడా టాప్–10 ఈ జాబితాలో స్థానం దక్కింది. కానీ హైదరాబాద్ నగరానికి టాప్–10 జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఇక ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన

-మిగతా 2 లో




# అప్రమత్తంగా ఉండాలి

- భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు
- అప్రమత్తంగా ఉండాలి సీఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- వాగులో కొట్టుకుపోతున్న కారును కాపాడిన స్థానికులు

**హైదరాబాద్, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

-మిగతా 2 లో



# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం


- ప్రతి పథకం వెనక కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బీఆర్ఎస్ ఎదురు దాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

**హనుమకొండ,**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమీషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో

-మిగతా 2 లో

# దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకుందాం

- పుతిన్‌తో ఫోన్ సంభాషణలో మోడీ..!



**న్యూఢిల్లీ,**
రష్యాతో చమురు ఒప్పందం.. దౌత్య సంబంధాల పటిష్టంపై ప్రధాని నరేంద్ర మోడీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సుంకాల మోతకు భయపడేది లేదంటున్న మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ను రష్యాకు పంపించారు. శుక్రవారం ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యం విషయంలో భారత్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన ఎక్స్ ద్వారా తెలియజేశారు.ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం

-మిగతా 2 లో




# చౌకబారు విమర్శల పై క్షమాపణలు చెప్పాలి

- బండి సంజయ్‌కు కేటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,**
ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ–సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ

-మిగతా 2 లో

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కేసీఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిబిఐ విచారణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని

-మిగతా 2 లో

# కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

## సీఎస్‌ను కోరిన హరీష్ రావు



**హైదరాబాద్,**
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు.

-మిగతా 2 లో

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి తరువాయి)

రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి తరువాయి)

ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో ముసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

(మొదటి తరువాయి)

విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ- ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ- బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి తరువాయి)

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## అమెరికాకు షాకిచ్చిన భారత్..

(మొదటి తరువాయి)

అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతోపాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8 I గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాలు కూడా ఉన్నాయి.ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా తాజా నిర్ణయంతో ఆ పర్యటన రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దాన్ని కారణంగా చూపుతూ భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దాంతో మొత్తం సుంకాలు 50 శాతానికి చేరాయి.అయితే ట్రంప్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించింది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ తెలిపింది. ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని, అందుకే తాజా నిర్ణయం తీసుకున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.అయితే ప్రస్తుతానికి ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని భారత అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్.. ప్రధానంగా రష్యాపై ఆధారపడినా ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

(మొదటి తరువాయి)

తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## దేశంలో టాప్-10 సురక్షిత నగరాలు ఇవే.

(మొదటి తరువాయి)

దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ 55.8 స్కోర్‌ను సాధించింది. దేశంలో టాప్-10 నగరాలు వరుసగా మంగళూరు, వడోదర, అహ్మదాబాద్, సూరత్, జైపూర్, నవీ ముంబై, తిరువనంతపురం, చెన్నై, పుణె, చండీగఢ్ ఉన్నాయి

## దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకుందాం

(మొదటి తరువాయి)

నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం.అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

(మొదటి తరువాయి)

సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## 2025 ఆగస్టు 9, శనివారం




మాసం- పక్షం
శ్రావణ మాసం (అమాంత)
శుక్లపక్షం
తిథి
పౌర్ణమి - రాత్రి 11:56 వరకు
ప్రభల పౌర్ణమి తర్వాత కృష్ణపక్ష ప్రతిపద ప్రారంభం
నక్షత్రం
ధనిష్ఠ - ఉదయం 3:31 వరకు
శతభిషం- ఆ తరువాత ప్రారంభం
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:28 - 5:13
అభిజిత్ ముహూర్తం: 12:00 - 12:52
అమృతకాలం: రా. 12:26 - 2:14
అశుభ సమయాలు
రాహుకాలం: 9:15 - 10:52
యమగండం: 1:52 - 3:28
దుర్ముహూర్తం: 6:02 - 6:54 ❍ 6:54 - 7:46 (రెండు సెషన్లు)
వర్జ్యం: రా. 12:26 - 2:14

# ఇంటింటికి బీజేపీ

## మహేశ్వరం లో మహా సంపర్క్ అభియాన్



**మహేశ్వరం, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు టి. యాదీశ్ ఆధ్వర్యంలో బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బస్వా పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యనాయక్, జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందిశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జయప్రదంగా హర్ ఘర్ తిరంగా కార్యశాల



**బర్కత్‌పుర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలపై నగర కార్యాలయంలో కార్యశాల నిర్వహించారు. కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు, హర్ ఘర్ తిరంగా రాష్ట్ర కన్వీనర్ గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాల అమలుపై మార్గదర్శనం చేశారు.ఆగస్టు 9 నుంచి 15 వరకు నగరంలోని అన్ని డివిజన్లలో తిరంగా యాత్రలు, మహనీయుల విగ్రహాల శుద్ధి, దీపారాధన, పూలమాలలు, అమరవీరుల కుటుంబాల సన్మానం, దేశ విభజన గాయాల స్మృతి దినోత్సవ సభలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రేరేపించడంతో పాటు, కుటుంబ సభ్యులతో సెల్ఫీ తీసుకొని చహర్‌ఘర్‌తిరంగా, చతిరంగాయాత్ర హ్యాష్‌ట్యాగ్‌లతో పోస్ట్ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, కార్పొరేటర్లు కన్నె ఉమా, రమేష్ యాదవ్, యాకర అమృతలు, నియోజకవర్గ కన్వీనర్లు శ్యామ్ రాజ్, పవన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, హర్ ఘర్ తిరంగా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**ఎలిగేడు, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గాయత్రి పాఠశాలలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బాలురకు రాఖీ కట్టి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరి సోదర భావం స్నేహభావం ఉట్టిపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర పద్మాకర్ రాజు,ప్రిన్సిపాల్ ఎర్ర శ్రీలత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతాలు



**ఆమనగల్లు, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిరంలో శుక్రవారం నాడు భక్తులు ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కన్వీనర్ దొంతు శ్రీనువాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్రతాలు, అన్నదాన కార్యక్రమం, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ దొంతు శ్రీనువాస్‌తో పాటు దొంతు పుల్లయ్య, దొంతు విశ్వనాథం, సంజీవ్ కుమార్, నాగిళ్ల లింగం (చంటి), కృష్ణారెడ్డి, రాము గోల్డ్, ఎన్.ఆర్. ప్రభాకర్, గుర్రం సురేష్, మూర్తి గ్యాస్, అప్పం తిరుపతయ్య, బ్రహ్మం, పోలిశెట్టి శ్రీను, నాగిళ్ల శంకర్, పల్లె అల్లాజిగౌడ్, నారాయణ సాగర్, పాపిశెట్టి రాము, దొంతు సంధ్య, శైలజ, సైదులుగౌడ్, అలివేలు, అనిత, దొంతు విజయలక్ష్మి, దాస అరుణ, జ్యోతి, సింధు, దాస శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో కట్టడాలు పేదలకే నిబంధనలా?

### మాజీ మేయర్ రవీందర్ సింగ్ విమర్శ

**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చెరువుల్లో అనుమతులు లేకుండా నీటి ట్యాంకులు నిర్మిస్తున్నారని, పేదలపై మాత్రమే నిబంధనలు పెట్టి అధికార వర్గాలకు మినహాయింపులు ఇవ్వడం అన్యాయమని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. అమృత్ టెండర్ల పేరిట ?145 కోట్ల పనులు కొందరికే కట్టబెట్టారని, సీతారాంపూర్ చెరువులో రెండు భారీ ట్యాంకులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు 200 మీటర్ల దూరం పాటించాలని నోటీసులు జారీ చేస్తూ, ప్రభుత్వమే చెరువుల్లో నిర్మాణాలు కొనసాగించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఈ పనులు అధికారుల అనుమతితో జరుగుతున్నాయా లేక కాంట్రాక్టర్ల స్వేచ్ఛతోనా అన్నది బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పద్మనగర్‌లో విద్యుత్ పనుల పేరిట అనుమతులు లేకుండా కట్టడాలు జరుగుతున్నాయని, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ నివాసాలపై మాత్రం చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. వివరాలు బయటపెట్టకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు.

## మండపానికి అడ్డుగా ఉన్న వైర్లను తొలగించిన ఎలక్ట్రికల్ సిబ్బంది



**అంబర్పేట్, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)...**
అంబర్పేట్ డివిజన్, ప్రేమ్ నగర్ కాల్వ గల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక మండపానికి కరెంటు వైర్లు ఇబ్బంది పెడుతుండగా స్థానికులు గతవారం మండప నిరాహాకులు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ దృష్టికి తెచ్చారు. ఆయన పిలిపించి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ వైర్లు తీసి కేబుల్ వేయించడం జరిగింది. కార్యక్రమంలో భాజపా నాయకులు పెంటం రాజు, జ్యోతి, నాగరాజు, అనిల్, వెంకట్ మరియు స్థానిక మండప నిరాహాకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంపై రైతు సంఘం సమావేశం



**దామరచర్ల, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం దామరచర్ల మండల సమితి సమావేశం బొత్తలపాలెం గ్రామంలో నిర్వహించారు. రైతుల సమస్యలు, సాగు ఖర్చులు, మద్దతు ధరలు తదితర అంశాలపై చర్చ జరిగింది.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, దామరచర్ల మండలం సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు డి. శాంత, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దీరావత లింగ నాయక్, సిపిఐ పార్టీ మండల సమితి సభ్యులు జమ్మలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్న నాయకులు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామస్థాయిలో రైతు సంఘం బలోపేతానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

## ఆల్విన్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ,ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వరదనీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి పాదయాత్ర నిర్వహించారు. ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ తదితర ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్, బల్దియా సిబ్బందితో కలిసి వరదనీరు తొలగించే చర్యలు చేపట్టారు. “వాహనదారులకు, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం,” అని ఆయన తెలిపారు. అకాల వర్షాలతో ఏర్పడిన విద్యుత్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి సమస్యలపై ప్రజలు వెంటనే అధికారులను లేదా తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బల్దియా, మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సూచించారు. కార్పొరేటర్ పర్యటన సందర్భంగా మహిళలతో మాట్లాడి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో వండిన అన్నం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఖాజా, ఖలీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పూర్తి స్థాయి మార్కెట్ యార్డ్‌గా ఎలిగేడు మార్కెట్ !



**పెద్దపెల్లి, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ధర్మారం మార్కెట్ కమిటీ పరిధిలోని ఎలిగేడు ఉప మార్కెట్ యార్డ్ త్వరలో పూర్తి స్థాయి మార్కెట్ యార్డ్‌గా మారనుంది. గత పాలకుల ఆకాంక్షను నేడు ఎమ్మెల్యే విజయ రమణారావు కృషితో నెరవేర్చనున్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో ఉన్న ఎలిగేడును మార్కెట్ యార్డ్‌గా అభివృద్ధి చేయాలని అప్పట్లో చైర్మన్ స్వర్గీయ పుల్లూరి రఘువర్ధన్ రావు, డైరెక్టర్ అడ్డగుంట రేణుక ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే అప్పట్లో జూలపల్లికే మార్కెట్ యార్డ్ హోదా లభించింది. ఇప్పుడు ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతో ఎలిగేడు కూడా మార్కెట్ యార్డ్‌గా గుర్తింపు పొందనుంది. రైతులకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారనుంది. పంటల విక్రయానికి మరింత సౌలభ్యం, ధరలలో పారదర్శకత, మద్దతు ధరల అమలు వంటి ప్రయోజనాలు లభించనున్నాయి.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేసిన చింతకాయల అయ్యన్న కుటుంబ సభ్యులు

**నర్సీపట్నం.ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన భార్య పద్మావతి వారి కుటుంబ సభ్యులు శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూజ కార్యక్రమం అనంతరం మహిళలకు తాంబూలాలు ప్రసాదం అందజేశారు.వ్రతానికి హాజరైన ప్రతి మహిళ సమాజంలో సంప్రదాయ స్థాపన ఎంతో ముఖ్యమని వారి కుటుంబ సభ్యులు భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోరి మీద బిల్లా కూలి ప్రజలకు ఇబ్బందులు



**హుస్నాబాద్ ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని పొట్లపల్లి రోడ్, ఆరెపల్లి గ్రామం 8వ వార్డులో మోరి మీద ఏర్పాటు చేసిన బిల్లా కూలిపోయింది. బిల్లాలో సలాకలు లేసి ఉండటంతో, వాహనాలు వస్తూ పోతూ తాకుతూ ప్రమాదానికి గురవుతున్నాయి.ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించకపోవడం స్థానికుల్లో ఆగ్రహం రేపుతోంది. తక్షణమే చర్యలు తీసుకుని బిల్లాను తొలగించాలని, ప్రమాదం జరగకముందే పరిష్కారం కావాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి(విద్య) అజిత్ రెడ్డిని కలిసిన టిఆర్టిఎఫ్ ప్రతినిధులు...

**హైదరాబాద్,ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉపాధ్యాయుల పదోన్నతుల సందర్భంగా బిఎడ్., ఎస్ జిటి లకు పి ఎస్ హెచ్ ఎం పదోన్నతుల అవకాశం కల్పించాలని మరియు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలలోని పండిత్, పిఈటి పోస్టులను, పంచాయతీరాజ్ పాఠశాలల వలె స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ డైరెక్టర్గా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి (విద్య) అజిత్ రెడ్డిని కలిసి పి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజి రెడ్డి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ గారు ప్రాతినిధ్యం చేశారు. పిఎస్ హెచ్ ఎం పోస్టులు నూతనంగా ఏర్పాటు చేసిన నాటినుండి ఉన్న ఉత్తర్వులే ఉన్నావని, 2009లో



వెలబడిన ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ నేటికీ కొనసాగుతున్నావని, ఆంధ్రప్రదేశ్లో 2017లో నూతన ఉత్తర్వులు (74) తీసినను అర్హతల విషయంలో ఎలాంటి మార్పు లేదని, అదే ఉత్తర్వులతో ఆంధ్రప్రదేశ్ లో పి ఎస్ హెచ్ ఎం పదోన్నతులు నేటికీ పొందుతున్నారని, ఎన్ సి టి ఈ నోటిఫికేషన్ లో నియామకాల కూడా మినహాయింపు ఉన్న సందర్భాన్ని భారత ప్రభుత్వ గజిట్ ను అందజేశారు. తప్పనిసరైతే ఆరు మాసముల బ్రిడ్జ్ కోర్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును పరిశీలించి, బిఎడ్., ఉన్న ఎస్ జి టి లకు పి ఎస్ హెచ్ ఎం పదోన్నతులు కల్పించాలని, అందుకు అవసరమైన నిబంధనల సవరణ చేయాలని, టిఆర్టిఎఫ్ పక్షాన ప్రాతినిధ్యం చేశారు.

# తెలంగాణ రాబిన్ హుడ్‌కు ఘన నివాళి

**హుస్నాబాద్‌లో పండుగ సాయన్న జయంతి వేడుకలు**



**హుస్నాబాద్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1860–1900 మధ్యకాలంలో దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్ హుడ్‌గా గుర్తించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జనవేని శ్రీనివాస్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్, ఎడల రమేష్, పోలవేణి మహేష్, తరాల మహేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్, తోడేటి రమేష్, అనిల్, రాజు, బాలయ్య, సాగర్ తదితర బీసీ సంఘ నాయకులు హాజరై, పండుగ సాయన్న సేవలను కొనియాడారు.

# ఆలోచించకపోతే... ఆయుష్ హుష్ కాకి..!

-రోడ్డు భద్రతపై అవగాహన పెంచిన "లీడ్ ద చేంజ్"..
-విద్యార్థులు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం..
-రోడ్డు భద్రత ను పాఠ్యాంశంగా చేర్చాలన్న వక్తలు...
-నిరంతరం రోడ్డు ప్రమాదాలపై ప్రముఖుల ఆవేదన....
-హాజరైన డా.ఏ.వి.గురువా రెడ్డి, విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి, గేయ రచయిత సుద్దాల... ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలక కార్యక్రమం.



**హైదరాబాద్, ఆగస్టు, 08(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానవ ప్రగతి, అభివృద్ధికి కీలకమైన రహదారులు నిత్యం రక్తమోడుతూ కొందరి జీవితాలని అర్థాంతరంగా ముగింపుకు కారణమవుతున్నాయని, ఈ సమస్యపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముందని పలువురు ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రిలో "లీడ్ ద చేంజ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం" పేరుతో స్కూల్ యాజమాన్యాలు, ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ప్రతినిధులకు ఓ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాలు వారి విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన, బాధ్యత పెరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, విద్యావేత్తలు డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, డా.టి.గౌరి శంకర్, హాస్య కళాకారుడు శంకర్ నారాయణ, కార్టూనిస్ట్ కృష్ణ వంటి పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు భద్రత విద్యను చిన్నతనం నుంచే పాఠ్యాంశంలో చేర్చాలని ఈ సందర్భంగా సూచించారు.

**పాఠశాలల్లో రోడ్డు భద్రతకు ప్రత్యేక చర్యలు అవసరం..!**
**- డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి.**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్కిట్లు, కథలు, కార్టూన్ల వంటి సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాలని, రోడ్డు భద్రత విద్యను పాఠ్యాంశంలో భాగంగా చేయాలని చెప్పారు. రోడ్డు భద్రత అనేది ఒక రోజు చర్య కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా అనేకమంది పెద్దలు తొందరపాటుతో రోడ్లు దాటుతూ మృత్యు కౌగిలి చేరుకుంటున్నారని గుర్తు చేస్తూ అలాంటి ఘటనల కారణంగా పిల్లలు అనాథలుగా మారుతున్నారని గుర్తు చేశారు. అందుకు పిల్లలే పెద్దలకు అవగాహన పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి వారు అనేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్లను నియమించాలని, పాఠశాల స్థాయిలో సేఫ్టీ క్లబ్స్‌ను స్థాపించాలని సూచించారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత విషయంలో ఒక సైనికుడిలా మారి సమాజాన్ని మార్పువైపు నడిపించాలని సూచించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని సర్వేజన ఫౌండేషన్ ప్రభుత్వాన్ని కోరింది.

# "ఇది విరామమే ఇక విజయమే"

**హుస్నాబాద్‌లో వోడితల సతీష్ కుమార్ వ్యాఖ్యలు**



**ఎల్కతుర్తి, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్కతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం సందడిగా జరిగింది. హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు."ఇది తాత్కాలిక విరామం మాత్రమే ఇక నుంచి విజయమే" అంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక విఫలమైందని విమర్శించారు. "మనం చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లాలి ప్రజలే నా బలం, నా బలగం" అని పేర్కొన్నారు.రైతులకు సాగునీరు అందించి కుటుంబాల్లో ఆనందం నింపిన కేసీఆర్ పాలనను గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పంట పొలాలు ఎండిపోయే పరిస్థితిని తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ సమావేశంలో సైదాపూర్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృక్షం కూలిన ఘటనకు కార్పొరేటర్ స్పందన



**హైదర్‌నగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఏ.ఎస్.రాజు నగర్‌లో వర్షంతో వృక్షం కూలిన ఘటనపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తక్షణ స్పందన చూపారు. జిహెచ్ఎంసి హార్టికల్చర్ విభాగంతో కలిసి క్రేన్ ద్వారా తొలగింపు పనులు పర్యవేక్షించారు. "కాలనీల అభివృద్ధే లక్ష్యం. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాను" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి

**-వెల్దండ కొట్ర గ్రామంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**




**వెల్దండ, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
వెల్దండ మండలంలోని కొట్ర గ్రామంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి, గజమాలతో ఊరేగింపు నిర్వహించారు. డీజే సంగీతం మధ్య యువత డ్యాన్స్‌లు చేస్తూ గ్రామంలో సందడి చేశారు. పంచాయతీ ప్రధాన కూడలిలో విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం విరిగోనిపల్లిలో పుట్టిన పండుగల సాయన్న, నిజాం నవాబుల పాలనలో బహుజన వర్గాల కోసం పోరాడిన విప్లవ వీరుడిగా గుర్తింపు పొందారు. దొరల గడిలను బద్దలుకొట్టి ధనాన్ని పేదలకు పంచిన ఆయన, గ్రామాల మధ్య తిరుగుతూ ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించేవారు. "వృత్తి, విద్య, శిక్షణతో యువతను సిద్ధం చేసి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన సాయన్న త్యాగం చిరస్మరణీయమైంది" అని గ్రామ ముదిరాజులు పేర్కొన్నారు.

# "వికలాంగుల గర్జన"కు సన్నాహాలు

**అక్కన్నపేటలో ఆసరా పెన్షన్ దారుల సమావేశం**



**అక్కన్నపేట, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అక్కన్నపేట మండల కేంద్రంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత ఆసరా పెన్షన్ దారుల సమావేశం జన్నే రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి దండు శంకరన్న, జీనుక యాదగిరి మాదిగ, సామ్రాట్ ప్రకాష్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ నెల 13న హుస్నాబాద్‌లోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో "వికలాంగుల గర్జన" సన్నాహక సభ జరుగుతుందని, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని వారు తెలిపారు. నియోజకవర్గంలోని ఆసరా పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నార్లపురం సమ్మయ్య, కర్ణకంటి పుష్ప, బానోత్ రమేష్, మట్టపల్లి ఆగయ్య, రాపర్తి తిరుపతి, బీర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్‌కు రెండు ఎలక్ట్రిక్ ఆటోలు

**తడి -పొడి చెత్త వేరు చేయడానికే వినియోగం**




**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేషనల్ అర్బన్ లైవ్ ఫుడ్ సంస్థ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థకు రెండు ఎలక్ట్రిక్ ఆటోలు బహూకరించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం ఈ ఆటోలను ప్రారంభించారు. నగరంలోని తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించేందుకు వీటిని వినియోగించనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఇంజనీర్లు స్వామి, రమేష్ పాల్గొన్నారు.

# చెట్లకు రాఖీలు వినూత్నంగా వృక్షబంధన్

-దన్నర్వాడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మక కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దన్నర్వాడీలో వృక్షబంధన్ అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు చెట్లకు రాఖీలు కట్టి, "వృక్షో రక్షతి రక్షితః" అనే సందేశాన్ని ప్రచారం చేశారు.వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని భావనను విద్యార్థుల్లో నాటేందుకు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వృక్షబంధన్‌ను విజయవంతం చేశారు.

# బండి సంజయ్ విచారణకు మద్దతుగా హైదరాబాద్ తరలిన బీజేపీ నేతలు

## కరీంనగర్ నుంచి భారీగా కార్యకర్తల ర్యాలీ



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని దిల్ కుషా గెస్ట్ హౌస్‌లో సిట్ బృందం విచారించిన నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా నుంచి సుమారు 2,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.పశ్చిమ జోన్ నుంచి నరహరి లక్ష్మారెడ్డి, జాడి బాల్ రెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్ద పెల్లి జితేందర్, కొలగాని శ్రీనివాస్, ఆనంద్, రాపర్తి ప్రసాద్, బేతి మహేందర్ రెడ్డి, గంట్ల నరసింహారెడ్డి, మోతె గంగారెడ్డి, ఏన్నం ప్రకాష్, వాసు, రెడ్డెడ్డి శ్రీనివాస్, పోతు జగదీష్, యువ రమేష్ తదితరులు పాల్గొన్నారు. జోన్ నుంచి సుమారు 150 మంది నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్‌కు మద్దతుగా హైదరాబాద్ చేరుకున్నారు.

# ఓట్ల తొలగింపు పట్ల సీపీఎం నిరసన



**నల్లగొండ,ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీహార్ రాష్ట్రంలో అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గి 65 లక్షల ఓట్లను తొలగించిందని జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు.నల్గొండలోని సుభాశ్ విగ్రహం వద్ద సీపీఎం నేతలు శుక్రవారం నల్లజెండాలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించారని వారు ఆరోపించారు.

# విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

-షాద్ నగర్‌లో అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి సమీక్ష



**షాద్ నగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, వైర్ల కొరతతో కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి పెద్ద ఎత్తున విద్యుత్ సామాగ్రి మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లు, సామాగ్రితో వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్‌లకు ప్రత్యామ్నాయంగా కొన్ని యూనిట్లు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బంది వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, విద్యుత్ శాఖ అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓడిదుడుకులు సహజం కేసీఆర్ భవిష్యత్తు నాయకుడు

అచ్చంపేట బీఆర్ఎస్ సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**అచ్చంపేట, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"ప్రతిపక్షంలో ఎదురయ్యే ఓడిదుడుకులు సహజం భవిష్యత్తులో రాష్ట్ర, దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలక పాత్ర పోషిస్తారు" అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు."పార్టీకి శ్రీరామరక్ష కార్యకర్తలే. ఎవరు వెళ్ళినా మాకు కేసీఆర్ నాయకత్వమే శిరోధార్యం" అని కార్యకర్తలు ప్రకటించడాన్ని ఆయన ప్రశంసించారు. త్వరలో మండలాల వారీగా సమావేశాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించి స్థానిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని తెలిపారు.కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని, రైతు భరోసా, రుణమాఫీ, పింఛన్లు వంటి పథకాలు అమలు చేయకపోవడంతో పాటు, ఉన్న సంక్షేమ పథకాలను కూడా రద్దు చేశారని విమర్శించారు. "ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కేసీఆర్‌కు ఉంది" అని పేర్కొన్నారు.సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.




**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష

-ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.
-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**దేవరకొండ, ఆగస్టు 08(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు ఆర్డిఓ ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్ల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ రివ్యూ కు సంబంధించి,ఆర్డీవో రమణా రెడ్డి మరియు హౌసింగ్ అధికారులు, నియోజకవర్గానికి సంబంధించిన అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు మరియు సంబధిత సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో ఇంకా పెండింగ్లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేయాలని చేయాలని ఆదేశించారు. దశలవారీగా పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాలలో డబ్బులు జమ కావాలని అన్నారు..ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు సహకరించే విధంగా ఉండాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది-లబ్ధిదారుల ఇంటిలో త్వరగా పూర్తి చేపించే బాధ్యత మీదేనని అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కల్వకుర్తి పట్టణ పద్మశాలి నూతన సంఘం ఎన్నిక

కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గా మేకల రాజేందర్



**కల్వకుర్తి, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణము లోని పద్మశాలి భవనం నందు పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కల్వకుర్తి పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీలందరూ పద్మశాలి భవనంలో ఎన్నికల అధికారులు భావండ్ల వెంకటేష్, మేకల వెంకటేశం , భావాండ్ల శ్రీను , క్యామమల్లేష్, పున్న సురేష్ గార్ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా మేకల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా మాకం రమేష్ ,కోశాధికారిగా గంజి ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజానికి అవసరం పడే విధంగా పనిచేస్తానని , రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు, భావండ్ల మధు , ప్రస్తుత ఉత్సవ కమిటీ కన్వీనర్ గుజ్జరి శ్రీను , కో కన్వీనర్ మాకం నారాయణ , పెద్దలు గంజి మురళి, ముత్యాలు మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

# అచ్చంపేట బీఆర్ఎస్ సమావేశానికి పోల్కంపల్లి నుంచి తరలిన శ్రేణులు



**వంగూర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వంగూర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు. స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ సమావేశం ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు.


# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు



**అచ్చంపేట, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవస్థానంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఆయన సతీమణి సీబీఎం ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని, ప్రతి ఇంటికి భోగభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, దేవాదాయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం





**ఎలిగేడు, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఎలిగేడు మండలంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఇంటింటా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వ్రతం అనంతరం మహిళలు ఆడబిడ్డలకు, ముత్తైదువులకు పసుపు, బొట్టు, వాయనం ఇచ్చి సంప్రదాయాన్ని పాటించారు. కుటుంబ శ్రేయస్సు, ఐశ్వర్యం కోసం వరలక్ష్మి అమ్మవారిని ప్రార్థించారు.

# అన్నా–చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ





**నల్లగొండ,ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాఖీ పండుగ అన్నా-చెల్లెళ్ల ,అక్క -తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ,ఆప్యాయతలకు ,అనురాగాలకు ప్రతీకగా అన్నా లేదా తమ్ముడు చేతికి రాఖీ కడతారు రాఖీ కట్టించుకున్న సోదరుడు ఎల్లవేళలా తమకు తోడునీడగా ఉండాలని తమ యొక్క ప్రేమ ఆప్యాయతలు ఎల్లకాలం ఇలానే ఉండాలని రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వచనాలు తీసుకుంటారు సోదరులు తమ సోదరీమణులకు రాఖీ కానుకలు ఇస్తారు. రాఖీ పండుగ ప్రతి ఏడాది శ్రావణ పౌర్ణమి రోజు రాఖీ పండుగగా జరుపుకుంటారు. ఈరోజును సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా భావిస్తారు. ఈ రక్షా బంధన్ పండుగను ఆగస్టు 9వ తేదీ దేశవ్యాప్తంగా జరుపుకోనున్నారు. అయితే.. ఈసారి ఆస్ట్రాలజీ ప్రకారం కొన్ని దశాబ్దాల తర్వాత ఈఏడాది రాఖీ పండుగ 2025 రోజున అరుదైన మహా సంయోగం ఏర్పడబోతుందట. 1930 తర్వాత ఈ ఏడాది 2025లో రాఖీ పండుగ రోజు ఏర్పడనుందట. వివరంగా చెప్పాలంటే 1930 ఏడాది ఎలాంటి యోగం అయితే ఉందో ఈ ఏడాది కూడా అలాంటి యోగమే ఏర్పడతుందట. అలాగే.. ఈ ఏడాది రాఖీ పండగ రోజు ఇతర శుభ యోగాలు కూడా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ రాఖీపండుగ రోజున లక్ష్మీ నారాయణుడిని పూజించి రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు. పంచాగం ప్రకారం ఈ ఏడాది రాఖీ 2025 శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 8వ తేదీన మధ్యాహ్నం 2.12 గంటలకు ప్రారంభం అవుతుంది. అనంతరం ఆగస్టు 9 న మధ్యాహ్నం 1.24 గంటలకు శ్రావణ పౌర్ణమి తిథి ముగుస్తుంది. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 9 వ తేదీన నిర్వహించుకుంటారు. ఇక ఆగస్టు 9 రాఖీ పండుగ రోజున సౌభాగ్య యోగం కూడా ఏర్పడనుంది.ఇది ఆగస్టు 9 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు ఉంటుంది. అనంతరం శోభన యోగం ఏర్పడుతుందట. అంతేకాకండా ఆగస్టు 9 వ తేదీన ఉదయం 5:47 గంటల నుంచి మధ్యాహ్నం 2:23 గంటల వరకు సర్వార్ధ సిద్ధి యోగం ఉంటుంది. మరోవైపు శ్రవణ నక్షత్రం సైతం మధ్యాహ్నం 2:23 గంటల వరకు ఉంటుంది. ఇవన్నీ గమనిస్తే 95 ఏళ్ల తర్వాత రాఖీ పండుగ ఒకే తేదీ, ఒకే రోజు, ఒకే సమయం, ఒకే నక్షత్రం, ఒకే యోగాలు ఏర్పడటం గమనార్హం. కాబట్టి ఈ ఏడాది అత్యంత శుభ యోగాల్లో రాఖీ పండుగ 2025 నిర్వహించుకోనున్నారు. ఇక రాఖీ కట్టడానికి ఆగస్టు 9 వ తేదీ ఉదయం 5.21 నుంచి మధ్యాహ్నం 1.24 గంటల వరకు శుభ సమయం. ఈ సమయంలో రాఖీ కడితే శుభ ఫలితాలు చేకూరుతాయని విశ్వాసం.

# యూరియా కొరత గులాబీల సృష్టే

## గన్నేరువరం రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గన్నేరువరం/మానకొండూరు,ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, బీఆర్ఎస్ నాయకులే దుకాణాల నుంచి బస్తాలు తీసుకెళ్లి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. గన్నేరువరం మండల రైతు వేదికలో 70 మంది లబ్ధిదారులకు 18.73 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన సూచించారు. నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తోందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అనంతరం, మానకొండూర్ నియోజకవర్గానికి 17, 18వ విడతల్లో 1.92 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో మానకొండూర్ మండలానికి 55.99 లక్షలు, శంకరపట్నం 28.80 లక్షలు, తిమ్మాపూర్ 42.17 లక్షలు, గన్నేరువరం 18.73 లక్షలు, బెజ్జంకి 13.52 లక్షలు, ఇల్లంతకుంట 33.52 లక్షలు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.ఇప్పటివరకు నియోజకవర్గం నుంచి 6,837 మంది సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 75 శాతం మందికి సాయం మంజూరైందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రక్రియను వేగవంతం చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి కిరణ్మయి, కాంగ్రెస్ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమలరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, నరేష్, కొంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, గొల్లెన కొమరయ్య, మహేందర్, సహదేవ్, నాగిశెట్టి రాజయ్య, సాయిరి దేవయ్య, దూలం వీరస్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట బీఆర్ఎస్ సమావేశానికి పోల్కంపల్లి నుంచి తరలిన శ్రేణులు



**వంగూర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వంగూర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు. స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ సమావేశం ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు.

# దైవ భక్తి మానసిక ప్రశాంతతకు నిలయం

**-టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ దంపతుల వరలక్ష్మి వ్రతం**



**హైదరాబాద్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని టీపీసీసీ సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆయిళ్ళ పద్మశ్రీ శ్రీనివాస్ గౌడ్ దంపతులు తన స్వగృహంలో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తి భావం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని, ప్రతి ఒక్కరు పండుగలను భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మమ్మ, సుమతమ్మ, ఉమాదేవి, రేణుకదేవి, రాందాస్, జగన్, రాజేష్, ఫనింద్ర, స్టాలిన్ కిషన్, సాయి గౌడ్, సుఘంద్, శిరీష, పూజ, వినోద్, రమేష్, నరేష్, తులసిరామ్, సుధా, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రులు

**అచ్చంపేట, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో గువ్వల బాలరాజు పార్టీ వీడిన అంశంపై నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "పదవులు ఇచ్చిన పార్టీని వీడి బీజేపీలో చేరడం బాధాకరం. విశ్వాసం లేకుండా వేరే పార్టీలోకి వెళ్లడం నమ్మిన కార్యకర్తలను నట్టేట ముంచడమే" అని జనార్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**"తల్లి లాంటి బీఆర్ఎస్‌ను వీడటం తప్పు"**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకపక్క ఆనందం, మరోపక్క బాధ. మాజీ ఎమ్మెల్యేలు వెళ్లినంత మాత్రాన కార్యకర్తలు నిస్ప్రభతకు లోనవ్వకూడదు.



కాంగ్రెస్-బీజేపీ కూటమి ప్రజలను మోసం చేయాలనే కుట్రలో భాగం. కేసీఆర్ నాయకత్వంలో 2029లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

**"గోడమీద పిల్లిలా ఉండాల్సిన అవసరం లేదు"**

పార్టీలో ఉండి వేరే పార్టీల వైపు చూస్తున్న నేతలను ఉద్దేశించి, "గోడమీద పిల్లిలా ఉండాల్సిన అవసరం లేదు. పార్టీకి అంకితభావంతో పనిచేయాలి" అని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, జెడ్పిటిసీలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భట్టిప్రోలు ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండలంలోని పెద్దపులివర్రు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు పెదపాలెం ,పెద పులివర్రు,గొరిగిపూడి ఓలేరు,కన్నెగంటి వారి పాలెం ,తూర్పు పాలెం పల్లిపాలెం,పెదలంక పెసరలంక,చింత మోటుగ్రామాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా కోరారు.


# ఆలయ కమిటీల నుంచి ఆహ్వానాలు స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్



**షాపూర్‌నగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో ప్రజలతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బాచుపల్లి శ్రీ ముత్యాలమ్మ దేవి, దుండిగల్ శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీలు బోనాల జాతర, ఫలహారం బండి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఆహ్వానం అందజేశారు. అలాగే జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవానికి కూన శ్రీశైలం గౌడ్, ఎన్ఎస్యూఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్‌లను యువజన నాయకులు ఆహ్వానించారు. ఈ ఆహ్వానాలను స్వీకరించిన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం


**–యాచారం మండలంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం**



**యాచారం, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం" అని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. యాచారం మండలం చింతుళ్ళ, ధరన్నగూడ గ్రామాల్లో బూత్ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమయ్యాయని, ప్రస్తుతం లోకల్ బాడీలు లేక కేంద్ర నిధులు ఆగిపోవడంతో చిన్న పనులు కూడా నిలిచిపోయాయని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, గోగికర్ రమేష్, దేరంగుల రాజు, తాండ్ర రవీందర్, పుప్పాల శాంతి కుమార్, నాగని రామదాసు, దేవరకొండ ఈశ్వర్, పల్లపు నరేష్, కుంచారం సందీప్ రెడ్డి, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం**



**హుస్నాబాద్, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారంలో మూడు రోజులు అన్న ప్రసాదం అందిస్తున్న సేవా కార్యక్రమాన్ని బీఎస్పీ నేతలు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ఎలగందుల శంకర్ సందర్శించారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, నాయకుడు మేకల వికాస్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "ఆసుపత్రిలో రోగులకు సేవలందించడం గొప్ప విషయం. ప్రభుత్వం ట్రస్ట్‌కు ఆర్థిక సహాయం అందిస్తే మరింత సేవలు విస్తరించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, "అన్నదానం చేసే వారు కూడా సమాజంలో వైద్యుల్లానే" అని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జి రమేష్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ చందా శ్రీనివాస్, నిర్మల లక్ష్మీనారాయణ, గౌరిశెట్టి నరసయ్య, దొమ్మాటి రమేష్, బబ్బుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రకృతి వన అభివృద్ధికి సూచనలు

**కలెక్టర్ పమేలా సత్పతి సందర్శన**




**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్–సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ఉన్న పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి వనాన్ని సందర్శించిన ఆమె, నీటి కొలనుల అభివృద్ధితో పాటు కలువ, పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్త మొక్కల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఖాళీ స్థలాల్లో మరిన్ని మొక్కలు నాటాలని తెలిపారు. అనంతరం కలెక్టర్, కమిషనర్ వనంలో మొక్కలు నాటారు.

# హిమాయత్ సాగర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచన**



**రంగారెడ్డి, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారీ వర్షాల నేపథ్యంలో హిమాయత్ సాగర్ చెరువును జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. నాలుగు గేట్లు ఎత్తిన నేపథ్యంలో నీటి ప్రవాహాన్ని, సామర్థ్యాన్ని పరిశీలించారు. పరివాహక ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. "లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలి. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి" అని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు.

# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గోపూజ చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

**-వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం/భూపాలపల్లి/పరకాల, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలలో గోవులకు పండ్లు, ఆకుకూరలు తినిపించి గోపూజ ప్రాధాన్యతను వివరించారు. "గోమాత పూజ మన సంప్రదాయంలో ముఖ్యమైనది. గోవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో, పరకాల మహదేవ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# కస్తూరిబా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

**విద్యార్థులతో రాఖీ పండుగ జరుపుకున్న గండ్ర సత్యనారాయణ రావు**



**శాయంపేట, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాయంపేట మండలంలోని కస్తూరిబా బాలికల హాస్టల్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి, భోజనం, వసతి, బోధన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోంది. మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం. గత బీఆర్ఎస్ పాలనలో విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు" అని ఎమ్మెల్యే విమర్శించారు. కొరతలున్న వసతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్ఏ పరిధి విస్తరించండి

**- కులగణన వేతనాలు చెల్లించండి**

**-జిల్లా కలెక్టర్‌కు తపస్ జిల్లా శాఖ వినతి**



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
కరీంనగర్ నగర పరిధిలోని గ్రామాలకు 17 శాతం ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ) వర్తించాలంటూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత 30 ఏళ్లుగా హెచ్ఆర్ఏ పరిధి పునర్వ్యవస్థీకరణ జరగకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు న్యాయమైన అలవెన్స్ పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. అలాగే, గత సంవత్సరం నిర్వహించిన కులగణన సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులకు గౌరవ వేతనం ఇంకా అందలేదని, ఇతర జిల్లాల్లో చెల్లించినప్పటికీ కరీంనగర్ జిల్లాలో డ్యూటీ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినిధి బృందంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, అయిలవేణి శ్రీనివాస్, కనకోటి హరిచరణ్, బొద్దుల సత్యం, బుర్ర నాగరాజు, చేరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడపిల్ల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ అండ




**ఎల్బీనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిరాల గ్రామానికి చెందిన గుండా విజయలక్ష్మి – తిరుపతయ్య దంపతుల కుమార్తె శ్వేత వివాహానికి ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ద్వితీయ కుమారుడు ఉప్పల సాయి తేజ మర్యాదపూర్వకంగా కలసి, పూస్తే మట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా సాయి తేజ గుప్త మాట్లాడుతూ, "పేదింటి ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సేవా కార్యక్రమాలే మా ధ్యేయం" అని తెలిపారు. కార్యక్రమంలో అమ్మాయి తండ్రి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు రక్షాబంధన్ సంకేతం

**మహేశ్వరం -కందుకూర్ పోలీస్ స్టేషన్లలో ఎస్ఎఫ్ఐ కార్యక్రమం**



**మహేశ్వరం, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహేశ్వరం, కందుకూర్ పోలీస్ స్టేషన్లలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కే.వై. ప్రణయ్ మాట్లాడుతూ, "మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉంది. రాఖీ పండుగ సోదర–సోదరీ అనుబంధానికి ప్రతీకగా నిలవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో లిఖిత్ కుమార్, కీర్తన, తరుణ్, శ్వేత, శిరీష, రమ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మానవత్వం చాటుకున్న జయపాల్ రెడ్డి

**-క్షతగాత్రులకు సహాయం, ట్రాఫిక్ క్లీయర్**



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ కొత్తపల్లి ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. రెండు కార్లు, ఒక బైక్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడగా, జయపాల్ రెడ్డి స్వయంగా అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో ట్రాఫిక్ స్తంభించడంతో దాదాపు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిని గమనించిన జయపాల్ రెడ్డి స్వయంగా వాహనాలను దారి మళ్లించి ట్రాఫిక్ క్లీయర్ చేశారు. ఆయనతో పాటు మిత్రమండలి సభ్యులు కూడా సహకరించారు.

# నవభారత్ స్కూల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి



**హుస్నాబాద్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టి సోదర –సోదరీ అనుబంధాన్ని పంచుకున్నారు. "రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక. విద్యార్థుల్లో ఈ భావన పెంపొందించటం ఆనందంగా ఉంది" అని ప్రిన్సిపాల్ గంగరవేణి రవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి పట్టాల పంపిణీ

## వరంగల్ పశ్చిమలో 592 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు



**వరంగల్ పశ్చిమ, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బాలసముద్రం 30వ డివిజన్‌లో నిర్మించిన రెండు పడకల ఇండ్లను అర్హులైన 592 మందికి మంజూరు చేస్తూ పట్టాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కాళోజీ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, "ఇళ్లను చూపించి కోట్లను దండుకున్న గత పాలకుల చేతిలో పేదలు మోసపోయారు. నేడు పారదర్శకంగా అర్హులకే పంపిణీ జరుగుతోంది" అని తెలిపారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, "ఓటు బ్యాంకు అవసరం లేకుండా, చరిత్రలో నిలిచేలా పట్టాలను అందిస్తున్నా. డబ్బులు తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీ భేదం లేకుండా ఎంపిక చేసినట్లు, ఇంకా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లబ్ధి చేకూరుస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కమిషనర్, మేయర్, కేయూడీఏ చైర్మన్, లబ్ధిదారులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# డ్యామ్ సేఫ్టీ నోటీసులపై ప్రజలకు భరోసా

## హస్నాపురం, బతుకమ్మ కాలనీలను సందర్శించిన సుడా చైర్మన్



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మానేర్ డ్యామ్ పరిసరంలోని హస్నాపురం, బతుకమ్మ కాలనీలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించి, ప్రజలకు భరోసా కల్పించారు. "2021లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ప్రకారం 200 మీటర్ల పరిధిలో నిర్మాణాలపై నోటీసులు జారీ అవుతున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. "బిఆర్ఎస్, బీజేపీ నాయకుల వైఖరి శవాలపై పేలాలు ఏరుకున్నట్టుంది. ఎన్వోసీ పేరుతో భూసేకరణ భూమిని అమ్ముకున్న వారిని బయటకు లాగుతాం. మోసపోయిన పేదలను కాపాడతాం" అని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. "ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అన్యాయం జరగదు. ఏడాదికి 3500 ఇండ్లు కేటాయించి ఆదుకుంటున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్హర్‌రావు మండలంలో వారాహీదేవి ప్రతిష్ఠాపన

## ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



**మంథని, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మల్హర్‌రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో శ్రీ వారాహీదేవి, నవగ్రహ యంత్ర–విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణంలో విగ్రహాలను ప్రతిష్ఠించి, హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, సానుకూల వాతావరణాన్ని పెంపొందిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.

# సిట్ విచారణకు బండి సంజయ్ భారీ ర్యాలీ

## ఖైరతాబాద్ నుంచి దిల్ కుష్ గెస్ట్ హౌస్ వరకు ప్రదర్శన




**సంగారెడ్డి, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీట్ విచారణ సందర్భంగా ఖైరతాబాద్ హనుమాన్ మందిరం నుంచి దిల్ కుష్ గెస్ట్ హౌస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కల్వకుంట్ల కుటుంబం ఆగడాలు, మితిమీరిన సంపాదన, భూకబ్జాలపై సీట్ ముందు వాస్తవాలు ఉంచనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్–నిజాంబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## ఎన్నికల భద్రత ఏర్పాట్లపై సమీక్ష



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోడౌన్‌ను అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు గోడౌన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం, వివిప్యాట్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ నేత సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం నేతలు అబ్బాస్ సమీ, బర్కత్ ఆలీ, టీడీపీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలకు శుక్రవారం సభే పరిష్కార వేదిక

## కరీంనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఏసీఎల్బీ అశ్విని తానాజీ సందేశం



**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండలంలోని కాశ్మీరగడ్డ మొదటి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించబడింది. ఈ సభలో పాల్గొన్న ఏసీఎల్బీ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ"మహిళలు తమ సమస్యలను ఈ వేదికలో స్వేచ్ఛగా వినవించుకోవచ్చు. ప్రతి గర్భిణీ, బాలింత తప్పకుండా హాజరుకావాలి" అని సూచించారు. సీడీపీఓ సబితా మాట్లాడుతూ"అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యతో పాటు పిల్లల సృజనాత్మకతను పెంపొందించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. షుగర్ బోర్డు ద్వారా ఆహారంలో చక్కెర కారణంగా కలిగే అనారోగ్యాలపై అవగాహన కల్పిస్తున్నాం" అని వివరించారు. వైద్య అధికారి సఫిర్ హుస్సేన్ మాట్లాడుతూ"జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నాం. ప్రతి మహిళా వీటిని వినియోగించుకోవాలి" అని సూచించారు. ఈ పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీడీపీఓ సబిత, సహాయ కమిషనర్ దిలీప్, మెప్మా శ్రీవాణి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు స్వప్న, బీసీ సతీష్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరామర్శ

**నగరం. ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మండల కేంద్రమైన నగరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుత పరిస్థితుల రీత్యా డెంగ్యూ జ్వరాల కేసులతో బాధపడుతున్న ప్రజలను టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ పరామర్శించారు. వారికి ఫ్రూట్స్,బ్రెడ్ అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం రోగులందరికీ మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్య బృందంతో మాట్లాడారు
ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో రైతు మృతి

## మాడుగుల మండలంలో విషాదం




**మాడుగుల, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మాడుగుల మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన రైతు పోలే మొగులయ్య (40) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఉదయం ఇర్విన్ గ్రామం వెళ్తుండగా, గోపియా తండా సమీపంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ అజాగ్రత్తగా వెనక్కి తీసిన సమయంలో వారి బండిని ఢీకొట్టింది. ఈ ఘటనలో మొగులయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం

## కురవి మండలంలో బీఆర్ఎస్ నేతల సందడి



**కురవి, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కురవి మండలం సూర్య తండా గ్రామంలో జరిగిన భూమిక–గణేష్ వివాహ రిసెప్షన్‌కు బీఆర్ఎస్ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట లాలయ్య, పల్లా రామచంద్ర రెడ్డి, మంచిప్రోలు చంద్రారెడ్డి, నిమ్మలగంటి కృష్ణమూర్తి, బాణోత్ కోటయ్య, తేజావత్ మంగిలాల్, అజ్మీరా బాసు, ఆజ్మీరా రవి తదితరులు పాల్గొన్నారు.

# మానవ వికాస్ కేంద్రంలో రాఖీ సంబరాలు

## వికలాంగ విద్యార్థులకు రాఖీలు కట్టిన స్నేహబంధం



**మంచాల, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మంచాల మండల కేంద్రంలోని నైబర్‌వుడ్ సెంటర్‌లో మానవ వికాస్ పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానసిక, శారీరక వికలాంగులు, మూగ విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టి స్నేహబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎన్హెచ్సి సీసీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ లాల్ సింగ్, సీఆర్పీ సంతోష్, ఆర్టివిస్ట్ సరూప యాదమ్మ, వికలాంగుల నాయకులు అశ్వాల బాల్ రాజ్, నరేష్ కుమార్, బీరప్ప, గంగమ్మ, అలివేలు, స్వామి, మల్లేష్, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌కు జాతీయ అవార్డులు

## వ్యవసాయ–మత్స్య రంగాల్లో గుర్తింపు



**కరీంనగర్, ఆగస్టు 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సుస్థిర వ్యవసాయ, మత్స్య అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. న్యూఢిల్లీలో జరిగిన "సస్టైనబుల్ అగ్రికల్చర్ సమ్మిట్"లో కలెక్టర్ పమేలా సత్పతికి, మత్స్యశాఖకు జాతీయ అవార్డులు లభించాయి. పచ్చిరొట్ట సాగు, నేరుగా వరివిత్తే, జీవన ఎరువుల వినియోగం వంటి వినూత్న పద్ధతులు, మత్స్య సంపద అభివృద్ధికి చేపట్టిన చర్యలు ఈ పురస్కారాలకు దారి తీశాయి.

# ధర్మపురిలో మంత్రి లక్ష్మణ్ పర్యటన

## వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం హామీ



**ధర్మపురి, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని 13వ వార్డు కాశెట్టి వాడలో అకాల వర్షాల కారణంగా ఇళ్లలోకి వరద నీరు చేరిన నేపథ్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, సీసీ రోడ్లు, నీటి నిల్వలు, మురికి నీరు గోదావరిలో కలిసే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# పద్మశాలి జర్నలిస్టుకు ఘన సన్మానం

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అభినందన



**కమాన్‌పూర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రొంపికుంటలో జర్నలిస్ట్ మాటేటి కుమార్ నేతకు ఘన సన్మానం జరిగింది. జనంసాక్షి దినపత్రిక మంథని ఆర్సీ ఇంచార్జ్‌గా సేవలందిస్తున్న ఆయనను శాలువాతో సన్మానించి, జర్నలిస్టుగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంఘం అధ్యక్షుడు కుందారపు బాపు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**కమాన్‌పూర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన సయ్యద్ అన్వర్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అన్వర్ నివాసంలో తేనేటి విందుకు హాజరైన శ్రీను బాబు, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి చీరే సారే సమర్పణ

## శ్రావణ శుక్రవారం సందర్భంగా శాతవాహన క్లబ్ కార్యక్రమం




**కరీంనగర్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రావణ శుక్రవారం సందర్భంగా వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి చీరే సారే సమర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్, కోశాధికారి తొడుపునూరి విశ్వనాథం, జాయింట్ సెక్రటరీ బండ సాగర్, మంచాల కిషన్, తొడుపునూరి తిరుపతి, ఆలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ వర్సెస్

## కర్ణాటకలో హీటెక్కిన రాజకీయం

**న్యూఢిల్లీ ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పొరుగు రాష్ట్రం కర్ణాటక లో రాజకీయ వాతావరణం శుక్రవారం ఒక్కసారిగా హీటెక్కింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని మహదేవ్‌పుర , రాజాజీనగర్ లో ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కు లో అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు దిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దాంతో కర్ణాటకలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.కాంగ్రెస్ పార్టీ ఫ్రీడమ్ పార్కులో ఆందోళన మొదలుపెట్టడానికి కొన్ని గంటల ముందు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి 13 ప్రశ్నలు సంధిస్తూ బీజేపీ సోషల్ మీడియాలో ఒక ప్రకటన చేసింది. తెలంగాణ





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ కర్ణాటకకు చెందిన మహర్షి వాల్మీకి కార్పోరేషన్‌కు సంబంధించిన రూ.187 కోట్లను దుర్వినియోగం చేసిందని బీజేపీ విమర్శించింది.మహర్షి వాల్మీకి స్కీమ్ నిధులు కర్ణాటకలోని షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారి సంక్షేమం కోసం కేటాయించబడ్డాయని, ఆ నిధులను కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం మళ్లించిందని బీజేపీ ఆరోపించింది. ఈడీ పరిశీలనలో ఈ విషయం రుజువైందని తెలిపింది. ఈ అంశానికి సంబంధించి మంత్రి బీ నాగేంద్రతో రాజీనామా చేయించడం తప్ప మరెలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ విమర్శించింది.షెడ్యూల్డ్ తెగల వారికి సంబంధించిన సంక్షేమ నిధులను దారిమళ్లించినందుకు నువ్వు వారికి క్షమాపణ చెబుతావా..? అని రాహుల్‌గాంధీని బీజేపీ ప్రశ్నించింది. ఈ అంశానికి సంబంధించి రాహుల్‌గాంధీకి బీజేపీ మొత్తం 13 ప్రశ్నలు సంధించింది. వాటన్నింటికి కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ
## తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ


**మాస్కో, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్–రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది.



ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్–అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు–ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ– కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్–రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు.

# ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించింది ట్రంపే

## అమెరికా విదేశాంగ మంత్రి



**న్యూఢిల్లీ ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో.. ఆ అంశంలోకి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేరుగా ప్రవేశించారని, ఆయనే స్వయంగా జోక్యం చేసుకుని రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునేలా చేశారని విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఇటీవల ఇండో, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో..ఆ ఉద్రిక్తతలకు తానే బ్రేక్ వేసినట్లు ట్రంప్ పదేపదే వెల్లడించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలను సమర్థిస్తూ అమెరికా మంత్రి రూబియో కూడా మాట్లాడారు. శాంతి స్థాపనకు ట్రంప్ పట్టుదలతో ఉన్నారని, ఇండో, పాక్ యుద్ధ వాతావరణంలోకి తాము నేరుగా జోక్యం చేసుకున్నామని, శాంతి ఏర్పడే విధంగా ట్రంప్ ప్రయత్నాలు చేసినట్లు రూబియో వెల్లడించారు.ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్తతలు తగ్గే రీతిలో చర్యలు చేపట్టినట్లు ట్రంప్ మే 10వ తేదీ నుంచి పదేపదే చెప్పారు. ఒకవేళ ఆ రెండు దేశాలు యుద్ధాన్ని ఆపితే అప్పుడు వాటితో తాము గరిష్ట స్థాయిలో వాణిజ్యం చేయనున్నట్లు తెలిపారు. కానీ పాకిస్థాన్‌తో నిర్వహించిన డీజీఎంవో సైనిక చర్చల తర్వాతే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు బ్రేక్ పడినట్లు ఇండియా చెబుతున్న విషయం తెలిసిందే. యుద్ధ సంక్షోభాల నుంచి అనేక దేశాలను ట్రంప్ రక్షించినట్లు రూబియో ఈ సందర్భంగా గుర్తు చేశారు. కంబోడియా–థాయిల్యాండ్, అజర్‌బైజాన్–అర్మేనియా, డీఆర్సీ కాంగో–రువాండలో ఉన్న సంక్షోభాలను ట్రంప్ పరిష్కరించినట్లు రూబియో చెప్పారు.

# షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

## –స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి



**న్యూఢిల్లీ, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు– తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ– అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బిజినెస్

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు.. 80 వేల మార్క్ దిగువకు సెన్సెక్స్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల భయాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం కుప్పకూలాయి. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా సెన్సెక్స్ 80 వేల మార్క్ దిగువకు పడిపోయింది. మూడు నెలల కనిష్ఠ స్థాయికి చేరింది. దాంతో మదుపరులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.భారత్ నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచామని, రష్యా నుంచి చమురు దిగుమతిని కొనసాగిస్తే ఈ టారిఫ్‌లను మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన దేశీయ మార్కెట్లలో తీవ్ర ఆందోళనకు దారితీసింది. దీనికితోడు విదేశీ సంస్థాగత మదుపరులు నిరంతరాయంగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో పతనం మరింత తీవ్రమైంది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 765.47 పాయింట్లు నష్టపోయి 79,857.79 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 79,775 పాయింట్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 232 పాయింట్లు కోల్పోయి 24,363.30 వద్ద ముగిసింది. రియల్టీ, మెటల్, ఆటో, ఐటీ, బ్యాంకింగ్ షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. సెన్సెక్స్ బాస్కెట్‌లో భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి ప్రధాన షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎన్‌టీపీసీ, టైటాన్ లాంటి కొన్ని షేర్లు మాత్రమే లాభపడ్డాయి. కాగా వరుసగా ఆరో వారంలోనూ మార్కెట్లు నష్టాలతోనే ముగియడం గమనార్హం.

## ఆల్‌టైం గరిష్ఠానికి పసిడి ధరలు.. ఎంతకు చేరుకున్నాయంటే..

దేశంలో పసిడి ధరలు ఆల్ టైం గరిష్ఠానికి చేరుకుని మరోసారి షాక్ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 8, 2025 ఉదయం 6:10 గంటల సమయానికి బంగారం ధరలు సరికొత్త స్థాయికి చేరాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,02,560కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 94,010కి చేరుకుంది.

ఇదే సమయంలో వెండి ధరలు కూడా పెరిగాయి . కిలో వెండి ధర రూ. 1,17,100 స్థాయిలో ఉంది. ఈ ధరల పెరుగుదల దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కొనసాగుతోంది. స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్ ఆధారంగా ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి.



**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,02,560.. 22 క్యారెట్ల బంగారం రూ. 94,010, వెండి (1 కిలో) రూ. 1,27,100.

ఢిల్లీ: 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,710.. 22 క్యారెట్ల పసిడి రూ. 94,160, వెండి రూ. 1,17,100.

చెన్నై: 24 క్యారెట్ల గోల్డ్ రూ. 1,02,560.. 22 క్యారెట్ల బంగారం రూ. 94,010, వెండి రూ. 1,27,100.

ముంబై: 24 క్యారెట్ల పసిడి రూ.1,02,560, 22 క్యారెట్ల గోల్డ్ రూ. 94,010, వెండి రూ. 1,17,100.

బెంగళూరు: 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,560, 22 క్యారెట్ల పసిడి రూ.94,010, వెండి రూ. 1,17,100.

బంగారం, వెండి ధరల ప్రధాన పెరుగుదలకు కారణాలు

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరగడానికి అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. ప్రధానంగా అమెరికా-చైనా మధ్య వాణిజ్య అంశాలు తీవ్రతరం కావడం, అమెరికా డాలర్ విలువ క్షీణించడం ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్లు, అమెరికా అప్పులు 36 ట్రిలియన్ డాలర్లకు చేరడం వంటి అంశాలు పెట్టుబడిదారులను బంగారం, వెండి వంటి సురక్షిత ఆస్తుల వైపు మొగ్గేలా చేశాయి. దేశంలో దిగుమతి సుంకాలు, స్థానిక మార్కెట్ డిమాండ్ కూడా ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి.

## ఎస్‌బిఐ ఫలితాలు భళా

### క్యూ1లో రూ. 19,160 కోట్ల లాభాలు
### పెరిగిన నికర వడ్డీ ఆదాయం




**న్యూఢిల్లీ**

దేశంలోనే అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక పలితాలను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 2025- 26 జూన్ పీఏటీఏ ముగిసిన మొదటి త్రైమాసికం ( క్యూ1) మొండి బాకీలను కట్టడి లో ఉంచడం తో పాటు వడ్డీ ఆదాయం పెరగడం బ్యాంకు మెరుగైన ఆర్థిక ఫలితాలకు ప్రధాన మద్దతును ఇచ్చాయి. ఈ నేపథ్యంలో గడిచిన త్రైమాసికంలో ఆ బ్యాంకు నికర లాభాలు 12.4 శాతం పెరిగి రూ. 19,160.44 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 17,035.16 కోట్ల లాబాలు ఆర్జించది. మార్కెట్ అంచనాలైన రూ. 17,095 కోట్లను అధిగమించింది.

**గడిచిన క్యూ1లో**

నికర వడ్డీ ఆదాయం 0.1 శాతం శాతం తగ్గి రూ. 41,072 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 41,126 కోట్లుగా ఉంది. వడ్డీ ఆదాయం 5.8 శాతం పెరిగి రూ. 1,17,996 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 1,11,526 కోట్ల వడ్డీ ఆదాయం చోటు చేసుకుంది. గడిచిన క్యూ1 లో ఇతర ఆదాయం 55.4 శాతం గణనీయంగా పెరిగి రూ. 17,345 కోట్లకు చేరింది. గత ఏడాది ఇది రూ. 11,162 కోట్లుగా ఉంది. స్థూల నిరర్థక ఆస్తుల 1.83 శాతంగా, నికర నిరర్థకఆస్తులు 0.47 శాతంగా ఉన్నాయి. రుణాల జారీ 11.8 శాతం పెరిగి రూ. 41.91 లక్షల కోట్లకు, డిపాజిట్లు 8.7 శాతం పెరిగి రూ. 53.28 లక్షల కోట్లకు చేరాయి.

# స్పోర్ట్స్

## సిరాజ్‌కు షాకిచ్చిన సచిన్.. ‘బాల్ ఆఫ్ ది సిరీస్’ ఘనుడు ఎవరంటే..!

అండరన్స్ టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన మహ్మద్ సిరాజ్ మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ షాకిచ్చాడు. మియా భాయ్‌కు తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడిన సచిన్.. భారత జట్టు చరిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన అతడిని కాదని ఆకాశ్ దీప్ ను ఎంచుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ‘బాల్ ఆఫ్ ది సిరీస్’ గా ఆకాశ్‌కే ఓటేశాడు మాస్టర్ బ్లాస్టర్. జో రూట్‌ను బౌల్డ్ చేసిన బంతినే మాస్టర్ బ్లాస్టర్ బాల్ ఆఫ్ ది సిరీస్ అని చెప్పాడు. అలా అని సిరాజ్‌ను ప్రతిభను తాను తక్కువ చేయడం లేదని సచిన్ తాజాగా ఒక వీడియోలో వెల్లడించాడు.బర్మింగ్‌హమ్‌లో జరిగిన రెండో టెస్టులో గిల్ సేన సూపర్ విక్టరీతో సిరీస్ సమం చేసింది. ఆ మ్యాచ్‌లో ఆకాశ్ దీప్ క్రీజులో పాతుకుపోయిన జో రూట్‌ను అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆకాశ్ సంధించిన ఆ బంతినే సచిన్ బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపిక చేశాడు. ‘నా దృష్టిలో జో రూట్‌ను బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ బంతి అద్భుతం. అతడి వికెట్ తీయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. ఆకాశ్



విసిరిన బంతిని కాస్త ఆలస్యంగా ఆడాడు రూట్. భీకర ఫామ్‌తో పాటు టన్నుల కొద్దీ పరుగులు బాదిన రూట్‌ను ఔట్ చేయడం ద్వారా భారత జట్టు విజయావకాశాలు పెరిగాయి. అందుకే.. ఆ బంతిని బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంచుకున్నా’ అని సచిన్ వివరించాడు.ఓవల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో ‘మ్యాచ్ విన్నర్’గా నిలిచిన సిరాజ్‌ను ఆకాశానికెత్తేశాడు. ‘ఐదు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ ప్రదర్శన నమ్మశక్యం అనిపించలేదు. చాలా గొప్పగా బౌలింగ్ చేశాడు. అతడి ఆటిట్యూడ్ నాకెంతో నచ్చింది. అతడి పాదాలలో ఉన్న లయ, వేగం చాలా నచ్చాయి. నిలకడగా లైన్ అండ్ లెంగ్త్‌తో ఆఖరి రోజు సిరాజ్ సూపర్ స్పెల్ వేశాడు. సిరీస్‌లో అప్పటికే 1,000కి పైగా బంతులు వేసిన అతడు.. ఐదో రోజు కూడా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడని కామెంటేటర్లు చెప్పగా విన్నాను. అతడి ధైర్యం, జట్టును గెలిపించాలనే అతడి కసి అద్భుతం.జట్టుకు అవసరమైన ప్రతిసారి సిరాజ్ నేనున్నానంటూ ముందుకొస్తాడు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ కెప్టెన్ బౌలర్ అనిపించుకుంటాడు. గతంలో చేసినట్టే ఈ సిరీస్‌లోనూ ఈ పేస్ గన్ తన సత్తా చాటాడు. సిరీస్‌లో అతడు తీసిన వికెట్లే అందుకు నిదర్శనం. ఎంతో ప్రతిభ ఉన్నా సరే సిరాజ్‌కు మాత్రం తగినంత గుర్తింపు రాలేదు అని టెండూల్కర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

## లండన్‌లో ఐపీఎల్ కోచ్‌తో.. ‘వన్డేలకు సై’ అంటున్న కోహ్లీ

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మళ్లీ బ్యాట్ అందుకున్నాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు తొలి ట్రోఫీ అందించిన విరాట్.. ఇక టీమిండియా జెర్సీలో చెలరేగిపోయేందుకు సిద్ధమవుతున్నాడు. టీ20లకు.. ఈమధ్యే టెస్టులకు వీడ్కోలు పలికిన కింగ్ పరిమిత ఓవర్ల ఫార్మాట్ కోసం ప్రాక్టీస్ మొదలెట్టాడు. లండన్‌లో ఉంటున్న అతడు.. అక్కడే ఐపీఎల్ కోచ్‌తో కలిసి బ్యాటింగ్ సాధనకు ఉపక్రమించాడు. శుక్రవారం కోహ్లీ కోచ్‌తో దిగిన ఫొటో పెట్టాడు.తన ఆటతో కోట్లాదిమందిని అభిమానులుగా మార్చుకున్న కోహ్లీ మళ్లీ మైదానంలోకి దిగేందుకు ఎదురుచూస్తున్నాడు. వన్డే స్క్వాడ్‌లో చోటు సంపాదించాలనే లక్ష్యంతో ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కు అసిస్టెంట్ కోచ్‌గా పనిచేస్తున్న నయీం అమిన్ సాయం తీసుకుంటున్నాడు కోహ్లీ. నెరిసిన





గడ్డం, బూడిద రంగు టీషర్ట్, బ్లూ షార్ట్‌తో విరాట్.. నవ్వులూ చిందిస్తూ దిగిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. బ్యాటింగ్ సలహాలు ఇస్తున్నందుకు బ్రదర్ నీకు ధన్యవాదాలు. నిన్ను కలవడం ఎల్లప్పుడూ గొప్పగా ఉంటుంది’ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో రాసుకొచ్చాడీ రన్ మెషీన్. లండన్‌లోనే నెట్స్ ప్రాక్టీస్ షురూ చేసిన విరాట్.. నయీం పర్యవేక్షణలో మునపటి లయను అందుకునేందుకు కఠోర సాధన చేయనున్నాడు.

**ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన వేళ జట్టు సభ్యులతో కోహ్లీ సంబురం**

ఐపీఎల్ 18వ సీజన్‌తో తన ట్రోఫీ కలను సాకారం చేసుకున్న విరాట్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ తనకెంతో ఇష్టమైన టెస్టులకు గుడ్ బై చెప్పాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందే రిటైర్మెంట్ బాంబ్ పేల్చిన అతడు.. వన్డేల్లో తళుక్కుమనేందుకు కాచుకొని ఉన్నాడు. అక్టోబర్‌లో భారత జట్టు మూడు వన్డేల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటన కు వెళ్లనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకూ జరుగబోయే ఈ సిరీస్‌పై కన్నేసిన కోహ్లీ ఫామ్ చాటుకునేందుకు తహ తహ లాడుతున్నాడు.

## ఐదింటిలో ఒక్కటే భేష్.. ఆ నాలుగు అంతంత మాత్రమేనట..!

ఈమధ్యే ముగిసిన అండరన్స్ - టెండూల్కర్ ట్రోఫీలో వికెట్ బ్యాటర్లకే అనుకూలించడం గమనించాం. ‘బజ్ బాల్’ ఆటకు తగ్గట్టు బ్యాటర్లకు ఉపకరించే పిచ్‌లు రూపొందించడం చూసి క్యూరేటర్స్‌పై మండిపడ్డారు మాజీ ఆటగాళ్లు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి సైతం ఐదు




టెస్టులు జరిగిన పిచ్‌లకు రేటింగ్స్ ఇచ్చింది. ఇందులో ఒకే ఒకటి బాగుందని తెలిపింది. భారత్, ఇంగ్లండ్ జట్లు తొలి టెస్టు ఆడిన లీడ్స్ వికెట్ మాత్రమే ‘చాలా బెస్ట్’ అని ఐసీసీ వెల్లడించింది. మిగతా నాలుగు పిచ్‌లు పర్లేదని రేటింగ్స్ ఇచ్చింది.అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీకి వేదికైన ఐదు పిచ్‌లకు శుక్రవారం ఐసీసీ రేటింగ్స్ ప్రకటించింది. లీడ్స్‌లోని హెడింగ్లేలో జరిగిన తొలి టెస్టు వికెట్ చాలా బాగుందని, ఔట్ ఫీల్డ్ కూడా చక్కగా ఉందని ఐసీసీ తెలిపింది. బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని, ఔట్‌ఫీల్డ్ చాలా బెటర్‌గా ఉందని చెప్పింది. లార్డ్స్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని చెప్పిన ఐసీసీ ఔట్‌ఫీల్డ్‌కు ‘వెరీ గుడ్’ రేటింగ్ ఇచ్చింది. మాంచెస్టర్ పిచ్‌కు కూడా పర్లేదని.. ఔట్‌ఫీల్డ్ కూడా బాగుందని తెలిపింది ఐసీసీ. చివరిదైన ఓవల్ వికెట్‌కు మాత్రం ఐసీసీ ఇంకా రేటింగ్స్ ఇవ్వాల్సి ఉంది.

**ఆరు నుంచి నాలుగుకు**

ఐసీసీ 2023 వరకూ పిచ్‌లకు ఆరు విధాల రేటింగ్స్ ఇచ్చేది. ‘చాలా బాగుంది’, ‘బాగుంది’, ‘సాధారణం’, ‘సాధారణం కంటే తక్కువ’, ‘అధ్వానం’, ‘అసలెంత మాత్రం పనికిరాదు’.. అని రేటింగ్స్ ఇస్తూ ఉండేది. అయితే.. రెండేళ్ల నుంచి ‘చాలా బాగుంది’, ‘సంతృప్తికరంగా ఉంది’, ‘సంతృప్తికరంగా లేదు’, ‘ఆటకు పనికి రాదు’ అని నాలుగు రకాల రేటింగ్స్‌ను ప్రకటిస్తోంది.

**2-2తో సిరీస్ సమం**

బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్‌లు రూపొందించడం ఇంగ్లండ్ బోర్డుకు పరిపాటి. భారత జట్టును కూడా ఇలానే దెబ్బతీయాలనుకున్నారు ఇంగ్లండ్ క్యూరేటర్లు. చివరిదైన ఓవల్ టెస్టుకు మాత్రం పచ్చికతో కూడిన బౌన్సీ పిచ్ రూపొందించారు. కానీ, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా సంచలన ఆటతో సిరీస్ సమం చేసింది. ఇంగ్లీష్ ఆటగాళ్లకు దీటుగా ఆడుతూ భారత క్రికెటర్లు సైతం శతకాల మోత మోగించారు.నిర్ణయాత్మక ఓవల్ టెస్టులో సిరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, తొలిసారి ఇరుదేశాల దిగ్గజాల పేరుతో నిర్వహించిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని 2-2తో సిరీస్ పంచుకున్నాయి భారత్, ఇంగ్లండ్.